**మంచిప్ప ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి**



4

**అటవీ శాఖాధికారులపై దాడి, ముగ్గురి అరెస్టు**

4


# ప్రజాజ్యోతి

**నిజామాబాద్ కామారెడ్డి**

ఆదివారం। 5। సెప్టెంబరు। 2025। పేజీలు 4


# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర




2

# విచారణ ముమ్మరం

2




# నేడు హరీష్ రావు పర్యటన



2



## ఇస్రోజివాడిలో ఘనంగా దేవి నవరాత్రులు

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో దుర్గామాత సేవా సమితి అమ్మవారి లడ్డు నవీన్ కుమార్ భార్గవి దంపతులు 22, 516 రూపాయలకు తీసుకోవడం దుర్గామాత సేవ సమితిఅమ్మవారి లడ్డు " గైని నవీన్ కుమార్ భార్గవి దంపతులు తీసుకోవడం జరిగింది దుర్గామాత22.516 రూపాయలకు తీసుకోవడం జరిగింది దుర్గామాత సేవా సమితి సభ్యులు వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## దుర్గామాత నిమజ్జనం

రామారెడ్డి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో గాంధీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవమును పురస్కరించుకొని అష్టాదశ శక్తి పీఠాలను ప్రతిష్ఠించడం జరిగింది. ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు అమ్మవారి అవతార అలంకారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది ఒక్కొక్క రోజు ఒక్కొక్క సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఐదవ రోజు విశ్వహింద పరిషత్ రామరెడ్డి ప్రగండశాఖ వారి చే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నేరెళ్ల వారి బృందంచే దుర్గమాత కొలుపు చెప్పించడం జరిగింది.అలాగే సామూహిక కుంకుమ పూజల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12 మంది దంపతులు జంటలు పాల్గొనడం జరిగింది.అలాగే సామూహిక దుర్గామాత యజ్ఞం నిర్వహించడం జరిగింది ఇందులో 20 మంది జంటలు దంపతులు పాల్గొని ఘనంగా నిర్వహించనైనది. అలాగే సామూహిక సత్యనారాయణ వ్రతములు నిర్వహించడం జరిగింది ఇందులో 12 మంది దంపతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.అలాగే శ్రీ రేణుక దేవి భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు ఉదయం వేళ సాయంత్రం వేళ పూజారి దిలీప్ కుమార్ చే పూజ కార్యక్రమం ఒక్కొక్క అవతారాన్ని గురించి వివరించడం జరిగింది. ఇలా ప్రతిరోజు వేరు వేరు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 11 రోజులు అమ్మవారు ఉదయం వేళా సాయంత్రం వేళ ప్రత్యేక పూజలు అందుకుంటూ భక్తుల మనసులో భక్తి పర్వశాన్ని నింపుతూ 11 రోజుల్లో పండుగ వాతావరణం వెదజల్లింది.పూజ కార్యక్రమం తర్వాత భజన కార్యక్రమం, దాండియా, కోలాటలు, బతుకమ్మ పాటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది,11 రోజులు పూజలు అందుకున్న అమ్మ వాళ్ళను అలంకరించిన చీరలను వేలం వేయడం జరిగింది. ఇందులో మహిళలు మరియు మాల స్వాములు, కండువా స్వాములు, బాల స్వాములు, కంకణం స్వాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమాలకు దాతలుగా ముందుకు వచ్చి వారి సేవలను అందించినందుకు మరియు ఇన్ని కార్యక్రమాలను నిర్వహించిన పాలక మండలి వారికి,గ్రామ ప్రజలకు, ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రతి సంవత్సరం ఇలాగే నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుకుంటూన్నారు.ఇట్టి కార్యక్రమం గాంధీ యువజన సమాఖ్య పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# విచారణ ముమ్మరం

### – ఈ గొడవలకు పాత కక్షలే కారణం

### – కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 4. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజయదశమి రోజు కత్తిపోట్లు జరిగాయని సోషల్ మీడియాలో ప్రచారం జరిగిందని అది కత్తిపోట్లు కాదని గ్లాస్ పోట్లు అని అవి పాత కక్షల కారణంగానే దాడులు జరిగాయని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణంలో డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయదశమి రోజు అర్ధరాత్రి కలకలం రేపిన దాడుల ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారనీ, ఘటనకు కారకులైన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. విజయదశమి రోజు అర్ధరాత్రి తమకు '100'కు కాల్ వచ్చిందని, వెంటనే తమ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లగా.. అక్కడ రెండు గ్రూప్లు కొట్టుకుంటున్నాయని తెలిపారు. వెంటనే ఆ గ్రూపులను అక్కడనుండి చెదరగొట్టడం జరిగిందని, ఈ ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా గాజుముక్కతో దాడి జరిగినట్లు తేలిందన్నారు. కేతన్, ప్రఫుల్ అనే ఇద్దరు యువకులపై సిద్దార్థ్ అనే వ్యక్తి పాత కక్షల నేపథ్యంలో గాజు ముక్కతో దాడి చేశాడన్నారు. ఈ దాడిలో నలుగురికి గాయాలయ్యాయని, సిద్దార్థ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వదిలిపెట్టేది లేదని ఏఎస్పీ హెచ్చరించారు.

**100 కు ఫోన్ చేస్తే పోలీసులు స్పందించాలి...**

100 నెంబర్కు అక్కడ గొడవ జరగకముందే ఆ కాలనీవాసులు అక్కడ డీజే పెట్టుకుని డాన్స్ చేస్తుండడం వల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని రాత్రి 12 గంటలకు 100కు డయల్ చేస్తే స్పందించలేదని ఆ కాలనీవాసులు పేర్కొన్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ 100 కాల్ రెండు గంటలకు వచ్చిందని వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ రెండు గ్రూపులు కొట్టుకుంటుండగా వారిని చెదరగొట్టడం జరిగిందన్నారు.

**నాలుగు కిలోల గంజాయి సీజ్**

కామారెడ్డి పట్టణంలో 10 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిసిందని విలేకరుల ప్రశ్నించగా 10 కిలోలు కాదని నాలుగు కిలోలు గంజాయిని పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు.
ఎక్కడైనా అసంఘిక కార్యక్రమాలు జరిగితే సమాచారం ఇవ్వాలి.. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతే తమ దృష్టికి తేవాలన్నారు. కామారెడ్డి పట్టణంలోని టీ పాయింట్లలో ధూమపానం ఎక్కువగా జరుగుతుందని అక్కడ గంజాయి సరఫరా అయ్యే అవకాశం ఉందని విలేకరులు పేర్కొనగా అలాంటి చోట్ల ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని, వెంటనే దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే డాబాల్లో సిట్టింగ్ బంద్ చేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## నేడు హరీష్ రావు పర్యటన

నాగిరెడ్డిపేట్,అక్టోబర్04(ప్రజాజ్యోతి):
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోచారం ప్రాజెక్ట్ లోకి భారీ వరద రావడంతో ప్రాజెక్ట్ కోతకు గురికావడంతో ఆదివారం రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు మండలంలో పర్యటించనున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.వారు మాట్లాడుతూ గత ఆగష్టు నెల 27 తేదీన కురిసిన భారీ వర్షానికి పోచారం ప్రాజెక్టులోకి 1 లక్ష 82 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిన పకృతి విపత్తును ఎదుర్కొని సైతం ఎదురులేని ప్రాజెక్టుగా రాష్ట్రంలో నిలవడంతో ప్రాజెక్ట్ సందర్శిస్తారని,అనంతరం మండంలంలో మంజీరా నది పరివాహక ప్రాంతంలో ముంపుకు గురైన పంటపొలాలలో పర్యటించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,నాయకులు దుర్గారెడ్డి,మురళి,వంశీ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మోతె శ్రీనివాస్,రాజిరెడ్డి,హన్మంత్ రెడ్డి,కాంత్ రెడ్డి,మంగలి యాదగిరి, సాయిబాబా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

గాంధారి, అక్టోబర్ 4 (ఆంధ్రజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో ప్రతిష్టించిన దుర్గామాత శోభాయాత్ర శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో దుర్గామాతల ప్రతిమలను వివిధ వాహనాల్లో అలంకరించి ఊరేగింపుగా తీసుకువెళ్లారు.అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. 11 రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు, సప్తశతీ పఠనాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, సాయంత్రం దీపారాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.నిమజ్జన సందర్భంగా భజనలు, కోలాటాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు శోభాయాత్రకు ఆకర్షణగా నిలిచాయి. స్థానిక పోలీసు సిబ్బంది ఏలాంటి ఘటన చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేశారు .ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజల సహకారంతో ఈ శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. అమ్మవారి కృపతో మండల ప్రజలకు శాంతి, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు.



## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



నాగిరెడ్డిపేట్,అక్టోబర్04(ప్రజాజ్యోతి):
రెండు రోజుల కిందట పోచారం వాగులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశత్తు గల్లంతైన వ్యక్తి మృత దేహం లభ్యమైందని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పచ్చంటి శేఖర్(32) గురువారం పోచారం వాగులో చేపలు పట్టడానికి వచ్చాడని,ప్రమాదవశత్తు వాగులో గల్లంతయ్యాడు,దింతో పోలీసులు,గజ ఈతగాళ్లతో మరియు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని యువకుడి కోసం గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు.ఎట్టకేలకు శనివారం సమీప ముళ్ల పొదల్లో యువకుడి మృతదేహం ఉండడాన్ని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గుర్తించారు.మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం



నాగిరెడ్డిపేట్,అక్టోబర్04(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామ ప్రజలకు ఖాళీ బిందెలతో నిరసన,ఇబ్బందిలో గ్రామస్థులు అనే శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో స్పందించిన ఎంపీడీఓ లలితా కుమారితో పాటు అధికారులు శనివారం గ్రామాన్ని సందర్శించి తాగునీటి సమస్యను పరిష్కరించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ నీటి సమస్య విద్యుత్ తో ఏర్పడిందని,తాత్కాలికంగా విద్యుత్ ను బోరుమోటార్లకు అందించి గ్రామప్రజలకు నీటి సమస్య రాకుండా పరిస్కరించామని తెలిపారు.విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కిష్టయ్యకు ఆదేశించారు.గ్రామంలో ఉదయం మిషన్ భగీరథ నీటిని,సాయంత్రం గ్రామాపంచాయితీ బోరుమోటార్ల ద్వారా నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట మిషన్ భగీరథ డీఈ ప్రవీణ్ రెడ్డి,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ రాజ్ కుమార్,ఎంపీఓ ప్రభాకర్ చారీ ఉన్నారు.



## గంగమ్మ ఒడికి దుర్గమ్మ

జక్రాన్ పల్లి :అక్టోబర్ , 4 ( ప్రజా జ్యోతి )
మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ దుర్గ భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గమాత నిమజ్జన శోభాయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. 11 రోజులపాటు వివిధ రూపాలలో దర్శనమిచ్చిన దుర్గమాతకు గ్రామ ప్రజలు పూజలు చేశారు. యువకులు అమ్మవారి మాలాధారణ చేసి 11 రోజులపాటు నిష్టగా పూజలో పాల్గొన్నారు. అమ్మవారి విగ్రహాన్ని డీజే సౌండ్ తొ యువతి, యువకులు నృత్యాలు చేస్తూ గ్రామ వీధుల గుండా ఊరేగించి అనంతరం గ్రామ శివారులో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని అసోసియేషన్ సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## అంబర్ అన్నంటిన దేవి నిమజ్జన సంబరాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4(ప్రజా జ్యోతి)
అంబరాన్నంటిన దేవి నిమజ్జన సంబరాలు, డీజే డ్యాన్సులతో దేవి నిమజ్జన శోభాయాత్ర. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో వరసిద్ధి దగ్స్ యూత్, డి.సి.బి. యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువకులు నవరాత్రి ఉత్సాహంతో ఊరేగింపును ప్రారంభించి, డీజే సౌండ్స్ తో అంబరానంటిన సంబరాలు. యువకులు నృత్యాలతో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణాన్ని నెలకొల్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మా దుర్గా మాత కి జై నినాదాలతో మారుమోగించారు. అమ్మవారి నిమజ్జనంలో పాల్గొని ఆశీర్వాదాలు పొందుకున్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు కలిసి దుర్గాదేవి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో బొడ్డు మామిడి చెరువులో నిమజ్జనం చేశారు.



## పోగొట్టుకున్న మొబైల్ లు బాధితులకు అందజేత




ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 3
ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు చరవాణి లను %జజు×=% వెబ్ సైట్ ద్వారా నాలుగు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఎస్సై సందీప్ శనివారం అప్పగించారు .దీంతో బాధితులు ఇందల్వాయి పోలీసు వారి పనితీరుకు కృతజ్ఞతలు తెలిపినారు. ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ఎస్ఐ సందీప్ పేర్కొన్నారు. మీ మీ ఊర్లలో దొంగలు తిరుగుతుంటే. వారిని గమనించి మాకు సమాచారం అందించాలని. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. జందార్ గంగాధర్. కానిస్టేబుల్ మేడం సిబ్బంది పాల్గొన్నారు

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి సెవెంత్ బెటాలియన్ పరిధిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కమాండెంట్ సత్యనారాయణ దంపతులు, అదనపు కమాండెంట్ సాంబశివరావు దంపతులు, ప్రత్యేక పూజలు యాగాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, వేద మంత్రోచ్చారణల నడుమ భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.







## ఘనంగా దర్గా ఉర్సు ఉత్సవాలు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్4(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద గేటు వద్ద గల సూఫీ షా మొహ్మద్ అబ్దుల్ వాహెద్ షత్తారీ ఉల్ ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగాయి. దర్గా పీఠాధిపతి సూఫీషా మొహ్మద్ అబ్దుల్ రహీం ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ దర్గా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ దర్గా కు చెందిన సూఫీ షా మొహమ్మద్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైయ్యారు. ఖురాన్ పఠణంతో ఉర్సుఉత్సవాలు ప్రారంభించారు. మాల్తుమ్మెద గ్రామానికి చెందిన విఠల్ రెడ్డి ఇంటి నుంచి గంధం, చాదర్ లను గ్రామంలో ఊరేగింపుగా దర్గాకు తెచ్చి దర్గాపై సమర్పించారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రాత్రి ఖవ్వాలీ కార్యమం నిర్వహించారు. కుల,మతాలకు అతీతంగా వివిధ మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ దర్గా పీఠాధిపతి సూఫీ షా మొహ్మద్ శరీఫోద్దీన్ షత్తారి ఉల్ ఖాద్రీ, మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన నీలం రెడ్డి, రవితేజ రెడ్డి , ధీరజ్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.





## పరివార అభియాన్‌కు విశేష స్పందన

భిక్కనూరు అక్టోబర్ 4 ( ప్రజజ్యోతి)
దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన స్వస్తినారీ స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం మహిళ ఆరోగ్యానికి పెద్దపీటను వేస్తూ ఆరోగ్యవంతమైన మహిళతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టారు.అదేవిధంగా భిక్కనూరు మండలంలో గత నెల సెప్టెంబర్ లో మొదలైన స్వస్తినారి కార్యక్రమం అక్టోబర్ రెండవ తారీకు తో ముగిసింది.ఈ కార్యక్రమం మండలంలో లోని మారుమూల గ్రామాలలోని మహిళలకు సైతం ఎంతో ఉపయోగకరంగా వైద్య సేవలను అందించారు .ఈ కార్యక్రమంతో మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి యామిమ, వైద్య విస్తరాధికారి వెంకటరమణ లు మండలంలోని ఏడు ఉప కేంద్రాలలో శిబిరాలను నిర్వహిస్తూ, ఎప్పటికి అప్పుడు వైద్య సేవలను విస్తృత పరుస్తూ.ఎనలేని సేవలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తల సేవలు మరువలేనివి.

## దుర్గామాత సేవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి దుర్గామాత సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు కొత్త రాజశేఖర్ ఉపాధ్యక్షులు బండి రాజశేఖర్ క్యాషియర్ కొప్పుల రాకేష్ రైటర్ గైని నవీన్ కుమార్ సభ్యులు సామి శ్రీకాంత్ మహేష్ గణేష్ మహేందర్ రంజిత్ సిద్ధం లింగం నరేష్ రాజేందర్ పాల్గొన్నారు.

# మంచిప్ప ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)
మంచి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి. నిజామాబాద్ రూరల్ మంచిప్ప ప్రాజెక్టు 21 ప్యాకేజీ పనులను పూర్తి చేసి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందించాలంటూ, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో శనివారం ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ, 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాజెక్టు ద్వారా రూరల్ నియోజకవర్గానికి నీళ్లు అందించేందుకు 2623 కోట్ల రూపాయల వ్యయంతో 21 ప్యాకేజీ పనులు చేపట్టిందని, అయితే అవి సకాలంలో పూర్తికాలేదని పేర్కొన్నారు.తరువాత 2022లో వ్యయాన్ని 3650 కోట్లకు పెంచినా, ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల పనులు 50% వద్దే ఆగిపోయాయని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని 6 మండలాల 77 గ్రామాలు, అనుబంధ తండాలు కలిపి సుమారు 84 వేల ఎకరాలకు నీటిపారుదల అందాలసి ఉందని చెప్పారు.భూమయ్య మాట్లాడుతూ...ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, రైతు రాజ్యం అంటూ హామీలు ఇస్తున్నా, చేతల్లో చూపించడం లేదు. మంచిప్ప ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోవడం రైతులపై అన్యాయం అని విమర్శించారు.మిగిలిన పనులను పూర్తి చేయడానికి రూ.2000 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా జీవో జారీ చేసి పనులు ప్రారంభించాలని ఏఐకేఎంఎస్ ప్రభుత్వం ను డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో బాలయ్య, భూమేష్, మండల అధ్యక్షుడు చిన్న గంగాధర్, నర్సాగౌడ్, వంశీ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారులపై దాడి, ముగ్గురిఅరెస్ట్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ డిచ్‌పల్లి మండలం కొరట్పల్లి తాండా శివారులో అటవీ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను ఆపడానికి వెళ్లిన అటవీ అధికారులపై దాడి చేసిన ఘటన శనివారం వెలుగుచూసింది. డిచ్పల్లి ఎస్సై షరీఫ్ అందించిన వివరాల ప్రకారం...తేదీ 3-10-2025 న మధ్యాహ్నం సుమారు 12:45 గంటల సమయంలో అటవీ శాఖ బీట్ అధికారి సంగం సతీష్, స్ట్రైకింగ్ ఫోర్స్ వాచర్ హరీష్ లు, %జీజదీ% సహాయంతో అటవీ భూమిలో కందకాలు తవ్వుతుండగా, కొరట్పల్లి తాండాకు చెందిన ఆలకుంట రాజేందర్, పల్లపు గంగాధర్, కొమిరి రాజ్‌కుమార్ లు అక్కడికి చేరుకొని కర్రలు, రాళ్లతో అధికారులపై దాడి చేసి, బూతు మాటలు తిడుతూ చంపుతామని బెదిరించారు.ఈ ఘటనపై అటవీ అధికారి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిచ్‌పల్లి ఎస్సై షరీఫ్ కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా నిందితులను శనివారం అరెస్టు చేసి, కోర్టు ఎదుట హాజరుపరచగా, కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ డిచ్‌పల్లి మండలం ఘనపూర్ గ్రామంలోని మానవతా సదన్ సమీపంలో గత నెల 18వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి ఫిట్స్ రావడంతో అక్కడే పడిపోయిన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు వెంటనే స్పందించి, ఆయన్ని అంబులెన్స్ ద్వారా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి ఆరోగ్యం విషమించి,



శనివారం మరణించాడు. మృతుని వయస్సు సుమారు 50 నుండి 55 సంవత్సరాల మధ్య, చామన చాయతో, తెల్ల వెంట్రుకలతో ఉన్నాడు.ప్రస్తుతం ఆ మృతదేహం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మోర్చరీలో ఉంది. ఎవరైనా ఆ వ్యక్తిని గుర్తించిన వారు డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరనీ ఎస్సై షరీఫ్ ఒక్క ప్రకటనలో తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డిచ్‌పల్లి. 8712659851, సబ్ ఇన్‌స్పెక్టర్ డిచ్‌పల్లి 8712659852. ఆచూకీ తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని ఎస్సై షరీఫ్ తెలిపారు.

# మొగల్ పాలకులను ఎదిరించిన వీరనారి దుర్గావతి

**అక్టోబర్ 05: రాణి దుర్గావతి 501వ జయంతి)**

**గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత**



రామారెడ్డి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)
తొలి స్వాతంత్ర్య సంగ్రామం నుండి అదివాసీలు పోరాడుతూనే ఉన్నారు. ఆదివాసీలలో వీరవనితలు సైతం పాల్గొనడం విశేషం. మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్ లోని మదన్ మహల్ కొండల మీద మొగల్ రాజ్య స్థాపకుడు అక్బర్ పాదుషా సామ్రాజ్య కాంక్షకీ ఒక వీరనారి రాణీ దుర్గావతి నేల కొరిగింది. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ వనవాసీ గోండు తెగకు చెందిన బుందేల్ ఖండ్ సంస్థానాధీశుడైన చందవేల్ కు 1524, అక్టోబర్ 5న ఆమె జన్మించింది. మడవి దుర్గావతి భర్త దళపత్ సింహ్ జబల్పూర్, బుందేల్ ఖండ్లను గోండుల స్వతంత్ర రాజ్యంగా ఏర్పాటు చేసి పాలించాడు. తన తండ్రి చందవేల్, భర్త దళపత్ సింహ్ రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని రాజ్యపాలన కొనసాగించింది. దుర్గావతి యుద్ధ విద్యలో మంచి నేర్పరి. గోండులు స్వతంత్ర రాజ్యంగా ఉండటం సహించలేని మొగల్ చక్రవర్తి అక్బర్ తన సేనాధిపతి ఆసిఫ్ ఖాన్ చేత కుట్రపన్ని దళపత్ సింహ్ ను కాల్చి చంపడంతో రాణి దుర్గావతి మదన్ మహల్ కొండలనే కేంద్రంగా యుద్ధ రంగంలోకి దిగి ప్రత్యక్ష పోరాటానికి పూనుకుంది.

### అవమానకరమని భావించి..!

చిన్నతనం నుండే పౌరాణిక చారిత్రక గాథల్ని వింటూ తన్మయత్వం పొందిన దుర్గావతి అస్త్ర శస్త్ర విద్యలలోనూ ఆరి తేరింది. బుందేల్ ఖండ్ ను గోండుల స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్న భర్త వారసత్వమును పుణికి పుచ్చుకొని ప్రజల్ని సుఖశాంతులతో వర్ధిల్లేలా పాలించింది. ఢిల్లీ పాదుషా అయిన అక్బర్ గోండులు స్వతంత్ర రాజ్యంగా ఉండటం సహించలేక దుర్గావతిని తనకు సామంతరాలుగా ఉండమని ఆసీఫ్ ఖాన్ ను ఆజ్ఞాపిస్తాడు. అతడు గోండు రాజ్యం మీదకు దండెత్తే ప్రయత్నం చేస్తాడు. ఆది నుండి స్వతంత్ర రాజ్యంగా విలసిల్లిన గోండు రాజ్యం ఒక తురక భూపతికి సామంతరాజ్యంగా మారడం అవమానకరమని, వనవాసుల ఉనికికి భంగకరమని భావించిన దుర్గావతి తన తండ్రి వలే రాజ్యపాలన కొన సాగించి 'దుర్గావతి అబల కాదు సబల' అని నిరూపిస్తానని మొఘల్ సైన్యానికి సవాల్ విసిరింది. దుర్గావతి తన గోండు సైన్యంతో మగ వేషంలో యుద్ధానికి దిగింది. గోండు సైనికులు, మంత్రులు, ప్రజలు మహారాణి యుద్ధంలో ప్రదర్శించిన శౌర్యానికి హర్ష ద్వానాలు ప్రకటించారు. ఇలాగైతే జయం దుర్లభ మన్న భావనతో అసిఫ్ ఖాన్ మరింత సైన్యంతో గోండుల కోటను ముట్టడించే వ్యూహ ప్రతి వ్యూహాలు అతనికి ఫలించలేదు.

### వారసుడు నేలకొరిగినా

అక్బర్ చక్రవర్తి సామ్రాజ్య కాంక్షో, గోండు వీరుల స్వాతంత్ర్యేచ్ఛో తేలడం లేదు. హోరా హోరీగా జరుగుతున్న యుద్ధంలో దుర్గావతి వారసుడు సైతం ప్రవేశించి మొగలాయి సైనికుల్ని ఎత్తిన కత్తి దించకుండా వదధించడం మొదలు పెట్టాడు. ఆ బాల వీరాభిమన్యుడిని బాలుడని కనికరించి వదలిపెడితే సైన్యం అపారంగా నష్టపోతుందని మొఘల్ సైనికులు బాలునిపై దొంగచాటు దెబ్బ తీయడంతో అతడు అమరుడయ్యాడు. దుర్వార్తకు సైతం తలొగ్గక "శత్రువున్ని వదించి, విజయం సాధించి, మన స్వాతంత్ర్యాన్ని నిలబె ట్టుకోవడమే మన లక్ష్యం" అని దుర్గావతి



నినదించింది.

### గోండు వంశాంకురం నేలవాలినా...!

యుద్ధాన్ని కొనసాగించమని ఆజ్ఞాపించిన దుర్గావతిని మెచ్చుకున్నాడు అసిఫ్ ఖాన్. దుర్గావతి ద్విగుణీకృతోత్సాహంతోనూ, యుద్ధరంగంలో గోండులు బలహీనమైనా... మహా పరాక్రమాన్ని ప్రదర్శిస్తున్నారు. అప్పటికీ నీరసించి, గాయాల పాలైన దుర్గావతి తలకి బాణం తగిలింది. ఐనా పోరాటాన్ని వీడలేదు. అంతిమంగా మొగలాయి సైనికులందరూ మూకుమ్మడిగా ఆమె పైకి విరుచుకుపడటంతో రణరంగం నుండి నిష్క్రమించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మొగల్ సైన్యం చేతిలో పరాభవం చూడలేక ఖడ్గానికి మొక్కిన వీర వనిత అదే ఖడ్గంతో తనని తాను పొడుచుకుని, యుద్ధ భూమిలోనే ప్రాణాల్ని విడిచింది. అది 1564 జూన్ 24 రోజున. గోండు సైనికులు ఆ వీర నారీమణి దుర్గావతిని ఆమె పుత్రుని శిబిరం వద్ద ఖననం చేశారు. గోండు రాజ్య సుపరిపాలన కోసం మొగల్ సామ్రాజ్యాధిపతి అక్బర్ ను ఎదుర్కొని వీర మరణం పొందిన భారతీయ ధీరవనిత రాణి దుర్గావతి ఆమె ఆదిమ జాతికి చెందిన సమర యోధురాలు కావడమేనేమో భారతీయ వీరవనితల్లో ఆమెను, ఆమె పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం గర్హనీయం